


### బాల్య వివాహంలో పాల్గొన్న వారందరిపై
# కేసులు నమోదు చేయాలి


# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శనివారం | 6 డిసెంబర్ 2025 | ■ 10 పేజీలు






# పక్కాగా నిఘా

## సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద ముమ్మర తనిఖీలు

ఉట్నూర్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసు సిబ్బంది

- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాపై పోలీసుల డేగ కన్ను
- ఎన్నికల అబ్జర్వర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్‌ల ఏర్పాటు
- పల్లెపోరు నేపథ్యంలో సరిహద్దుల్లో చెక్‌పోస్టుల ఏర్పాటు
- నగదు, మద్యం రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు
- నియమావళి పకడ్బందీగా అమలు
- 50 వేలకు మించి పట్టుబడితే ఆధారాలు చూపాల్సిందే
- రాజకీయ పార్టీలకు కఠిన సమయమే..
- తనిఖీలు ముమ్మరం చేసిన పోలీసు శాఖ అధికారులు

### నిఘా బృందాల పనితీరుపై ఫోకస్

- హోర్డింగులు, ఫ్లెక్సీలు, పోస్టర్లు, వాల్ పేపర్లను తొలగించాలి
- ఎన్నికల సిబ్బంది పకడ్బందీగా విధులను నిర్వహించాలి
- ఎలాంటి ఫిర్యాదులు రాకుండా పనిచేయాలి
- ఉమ్మడి జిల్లా ఎన్నికల పరిశీలకులు
- సమస్యాత్మక ప్రాంతాలపై నిఘా
- మద్యం, డబ్బు తరలింపుపై ప్రత్యేక దృష్టి

గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిపించేలా జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. జిల్లా సరిహద్దుల్లో భద్రతను కట్టుదిట్టం చేసింది. ఓటర్లను ప్రలోభ పెట్టే మద్యం, డబ్బు, ఇతర సామగ్రి జిల్లాలోకి రవాణ కాకుండా చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. చెక్‌పోస్టుల వద్ద పోలీసులు, ఇతర శాఖల అధికారుల సమన్వయంతో నిరంతరంగా తనిఖీలు ముమ్మరంగా చేపడుతున్నారు. జిల్లాలో మూడు దశల్లో ఈనెల 11, 14, 17 తేదీల్లో పంచాయతీ ఎన్నికలు జరుగనున్నాయి. ఇప్పటికే తొలి, మలివిడతల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ పూర్తి కాగా, తుది విడత ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు, తనిఖీలు నిర్వహిస్తున్నారు. సమస్యాత్మక కేంద్రాలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఇప్పటికే సమస్యాత్మక, నెట్‌వర్క్‌లేని పోలింగ్ కేంద్రాలను గుర్తించి పోలింగ్ రోజు చేపట్టాల్సిన చర్యలపై కార్యాచరణ సిద్ధం చేశారు. నెట్‌వర్క్‌లేని పోలింగ్ కేంద్రాల్లో సూక్ష్మ పరిశీలకులను, సాధారణ పోలింగ్ కేంద్రాల్లో వెబ్ ఆధారంగా పోలింగ్ సరళిని పర్యవేక్షించేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

వివరాలు 8లో



### ఆశ్రమాల్లో మెనూ అమలు
# బాధ్యత ప్రధానోపాధ్యాయులదే.!

ఆశ్రమ పాఠశాలల్లో మెనూ అమలు బాధ్యత ప్రధానోపాధ్యాయులదే నని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మార్మాట్ అన్నారు శుక్రవారం ఉమ్మడి అదిలాబాద్ జిల్లాల ఆశ్రమ పాఠశాలలు వసతి గృహాల ప్రధానోపాధ్యాయులు, సంక్షేమ అధికారులు, డిప్యూటీ వార్డెన్ల సమావేశం ఉట్నూరు మండల కేంద్రంలోని కేబి కాంప్లెక్స్ లోని పి.ఎం.ఆర్.సి యందు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మార్మాట్ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, నూతన మెనూ అమలులో చిన్నపాటి ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, దానిని డీడీల ఆధ్వర్యంలోని హామీల ద్వారా అందరికీ ఆమోదయోగ్యమైన మార్పులు చేపడతామని తెలిపారు.



### జోగురామన్న నీ రాసలీలలు
# కేసీఆర్ వద్ద ఉన్నాయి

- ■ నీ వివాహేతర సంబంధాల సీడీలు మీ బాస్ కేసీఆర్, సంతోష్ వద్ద ఉన్నవి మర్చిపోయావా..?
- ■ అభివృద్ధి గురించి మాట్లాడితే బ్రోకర్ అంటావా..
- ■ జోగురాన్నపై మండిపడ్డ ఎమ్మెల్యే పాయల్ శంకర్

అదిలాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రిని కలిస్తే తప్పేంటని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. సీఎం ని కలిసి అభివృద్ధి కోసం నిధులు అడిగితే అక్రమ సంబంధం అంటూ నోటికొచ్చినట్టు మాట్లాడుతూ అక్కసు వెళ్ళగకుతున్నారని మాజీమంత్రి జోగు రామన్న పై ఎమ్మెల్యే తీవ్ర స్థాయిలో ఫైరయ్యారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అభివృద్ధి పనులు చేస్తుంటే చూసి ఓర్వలేని జోగు రామన్న అసత్య ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పదేళ్లు అధికారంలో ఉండి ఆయన చేయలేని పనులను ఒక్కటొక్కటిగా పూర్తవుతుంటే ఓర్వలేక కల్లమంటతో మాట్లాడం విడ్డూరంగా ఉందన్నారు.



# ఏసీబికి పట్టుబడిన పంచాయతీ కార్యదర్శి

- ■ ఇందిరమ్మ ఇండ్ల బిల్లు కోసం రూ.10వేల డబ్బుల డిమాండ్..
- ■ రూ.5వేలు తీసుకుంటుండగా బెల్లంపల్లి పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్‌ను పట్టుకున్న ఏసీబీ అధికారులు
- ■ లంచం అడిగితే నిర్భయంగా ఫిర్యాదు చేయండి : ఏసీబీ




## ప్రజలందరూ నిర్భయంగా
# ఓటు హక్కును వినియోగించుకోవాలి

- ఎన్నికల నియమావళిని పాటించాలి
- వేలం పాట ద్వారా నిర్వహించడం చట్టరీత్యా నేరం
- ఇచ్చోడ మండలంలోని బొరిగామ, గుండాల, సిరిచల్మ, అడేగామా గ్రామాల ప్రజలకు అవగాహన
- ఎన్నికలు జరుగనున్న పోలింగ్ కేంద్రం పరిశీలన..
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఇచ్చోడ, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

18 సంవత్సరాలు నిండిన ప్రజలందరూ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రజలకు సూచించారు. శుక్రవారం ఇచ్చోడ మండలంలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ యంత్రాంగం పనిచేస్తుందన్నారు. విలువైన ఓటును డబ్బుకు అమ్ముకోవద్దని ప్రజలను కోరారు. అదే విధంగా పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిష్ప క్షపాతంగా నిర్వహించాలన్నారు. ఎన్నికల నియమాలను పాటించాలి, ఓటు హక్కు వినియోగంలో ఎవరి ప్రోత్భలం ఉండకూడదని తెలిపారు. బోరిగామా, గుండాల గ్రామాలలో ప్రత్యేకంగా స్పెషల్ పార్టీ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ప్రజలలో పోలీసుల పట్ల విశ్వాసం, నమ్మకం పెంపొందించడం జరిగింది. ఎన్నికల సమయంలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సిబ్బంది కి పలు సూచనలు చేశారు. ఎన్నికలను వేలంపాట ద్వారా నిర్వహిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్లు, 200 మీటర్ల వద్ద సూచించబడిన నియమాలను పాటించాలని తెలిపారు. గొడవలకు, అల్లర్లకు దూరంగా ఉండాలని, ఎలాంటి పరిస్థితుల్లోనైనా పోలీసు సహాయాన్ని సంప్రదించాలని తెలిపారు. డయల్ 100 ద్వారా పోలీసు వ్యవస్థ అందుబాటులో ఉండనున్నట్లు తెలిపారు. ఎన్నికల అనంతరం విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని తెలిపారు. ఎన్నికల సభలకు, సమావేశాలకు ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల అనంతరం టపాకాయలు వెలిగించడం చేయకూడదని తెలిపారు. ఎన్నికలను ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించాలని తెలిపారు. ఎన్నికలలో ఓటుకు మద్యం, బహుమతులు ఇవ్వడం నేరం అని, ఎక్కడైనా అక్రమ మద్యం సమాచారం ఉన్న డయల్ 100 ద్వారా సమాచారం



అందించాలి అని, డబ్బులకు, వస్తువులకు ఓటు హక్కుతో ప్రలోభ పడరాదు అని తెలిపారు. ఎన్నికలలో కేసులు నమోదు చేయబడిన తర్వాత యువత భవిష్యత్తు సక్రమంగా ఉండదని తెలిపారు. ఎన్నికలలో సమస్యలు సృష్టించే వారిని బైండవర్ చేయడం జరుగుతుందని తెలిపారు. సీసీటీవీ



కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. నాలుగు గ్రామాల ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ అదనపు ఎస్పి కాజల్ సింగ్, ఇచ్చోడ ఎస్‌హెచ్‌వో సిఐ బండారి రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## 14 ఆవులకు మెడలో చెప్పులు కట్టి!?

**వేమనపల్లి, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండల కేంద్రంలో 14 ఆవులకు మెడలో చెప్పులు కట్టి గోమాతలను అవమాన పరిచిన ఘటన చోటు చేసుకుంది. గోమాతలకు అవమానం జరగడం పట్ల బీజేవైఎం మండల అధ్యక్షుడు కంపేల అజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వివరాల్లోకెళ్తే.. వేమనపల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న బంజర దొడ్డిలోని 14 ఆవులకు గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఆవుల మెడలో చెప్పులు కట్టిన ఘటన చోటుచేసుకుంది. శుక్రవారం ఉదయం తెల్ల వారుజామున బంజర దొడ్డిలోని ఆవులు చెప్పులు మెడలో ఉండడం చూసిన స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న బీజవైఎం మండల అధ్యక్షుడు కంపెల అజయ్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ ఆవరణలో ఉన్న గోమాతను మండల కేంద్రంలోనూ అవమానపరచడం, హిందువులు దైవంగా భావించే గోమాతలను అవమాన పర్చిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. స్థానికులు నీల్వాయి పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై జగదీశ్వర్ రెడ్డి తెలిపారు.

## ఇచ్చోడలో క్లోరినేషన్
# చేసిన వైద్య సభ్యులు

**ఇచ్చోడ, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

ఇచ్చోడ మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రి వైద్యులు పర్యటించారు. మండలంలోని అడేగామ గ్రామంలో ఉన్న గల నీటిబావిలో క్లోరినేషన్ చేపట్టారు. అనంతరం ప్రజలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. చలికాలం నేపథ్యంలో తాగునీటిని మధ్యస్థంగా వేడి చేసి తాగాలన్నారు. దీనితో రోగాలు రాకుండా ఉంటాయని సూచించారు.

# పంచాయతీ ఎన్నికల ప్రచారం కోసమే ప్రజాపాలన సభ



- ఎమ్మెల్యే పాయల్ శంకర్‌కు సీఎం రేవంత్ రెడ్డిని జోకడం తప్ప జిల్లా అభివృద్ధి పట్ల శ్రద్ధ లేదు
- మాజీ మంత్రి జోగు రామన్న

**ఆదిలాబాద్, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే పాయల్ శంకర్‌లు ఒకరినొకరు గొప్పలు చెప్పుకుంటూ ప్రజలను మోసం చేస్తూ.. డ్రామాలు ఆడుతున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న ఆరోపించారు. ఇవాళ ఆదిలాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి గాలి మోటార్ పై వచ్చి ప్రజలకు గాలి మాటలు చెప్పారన్నారు. పంచాయతీ ఎన్నికల ప్రచారం కోసమే ప్రజాపాలన సభ నిర్వహించారన్నారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్‌కు సీఎం రేవంత్ రెడ్డిని జోకడం తప్ప అభివృద్ధి పట్ల శ్రద్ధ లేదన్నారు. నిన్నటి సభతో వీరిద్దరూ ఒక్కటేనని స్పష్టం అయిందన్నారు. సీఎం రేవంత్ ఆదిలాబాద్ సభలో పాత ముచ్చట్లే మళ్లీ ప్రజలకు చెప్పారన్నారు. యూనివర్సిటీ విషయంలో.. ఎమ్మెల్యేలని కూడా కంట్రోల్ చేయలేని సీఎం రేవంత్ అని అన్నారు. సీసీఐ సిమెంట్ పరిశ్రమను ప్రభుత్వమే ప్రారంభించాలని అన్నారు. ఇది విజయోత్సవ సభ కాదు నయవంచన సభ అని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో నాయకులు సాజీతోద్దిన్, గండ్రత్ రమేష్, జగదీశ్, అజయ్, మెట్టు ప్రహల్లాద్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి



**మంచిర్యాల, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని మంచిర్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో భీమిని మండలం వీగాం గ్రామానికి చెందిన పలువురు యువకులు పార్టీలో చేరారు. కండువా కప్పి వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ పాలనకు ఆకర్షితులై యువత బీజేపీలో పెద్ద ఎత్తున చేరుతున్నారని అన్నారు. గ్రామ స్వరాజ్యం బీజేపీతోనే సాధ్యమవుతుందని అన్నారు. ప్రజల విశ్వాసానికి అనుగుణంగా పార్టీ పనిచేస్తుందని, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేసిన వారందరూ గెలుపు దిశగా పయనించాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని ప్రతి ఒక్క కార్యకర్త నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి వైద్య శ్రీధర్, భీమిని మండల అధ్యక్షుడు కొంక. సత్యనారాయణ, గాండ్ల. సాయి కిరణ్ పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్ డీసీసీ వాహనాన్ని
# తనిఖీ చేసిన పోలీసులు

**ఉట్నూర్, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు, ఎన్నికల సిబ్బంది ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో ప్రతి వాహనాన్ని అధికారులు విస్తృతంగా తనిఖీలు చేశారు. శుక్రవారం ఉట్నూర్ నుంచి ఆసిఫాబాద్ వెళ్తున్న ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కొమురం భీం ఆసిఫాబాద్ డీసీసీ ఆత్రం సుగుణక్క వాహనాన్ని పోలీసులు తనిఖీ చేశారు. ఉట్నూర్ ఎక్స్ రోడ్డు వద్ద ఆమెను ఆపిన పోలీసులు వాహనం తో పాటు, ఆమె పర్సును కూడా వదలకుండా చెక్ చేశారు. ఈ క్రమంలో సుగుణ తన వాహనం దిగి పోలీసుల తనిఖీకి సహకరించారు. సుగుణ వాహనంతో పాటు ఆమె వెంట ఉన్న ఇతర వాహనాలను సైతం పోలీసులు తనిఖీ చేశారు. తనిఖీకి అనంతరం సుగుణ అక్కడి నుంచి ఆసిఫాబాద్‌కు వెళ్లారు.



### ఘనంగా సాయుధ దళాల

# పతాక దినోత్సవ వేడుకలు

**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**




**ఆదిలాబాద్, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**
విద్యార్థి దశ నుండే దేశ భక్తి, సేవాభావం అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సాయుధ దళాల పతాక దినోత్సవ వేడుకల్లో బాగంగా శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ఎన్‌సీసీ క్యాడెట్లకు కలెక్టర్ తన వంతు విరాళాలన్నీ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థి దశ నుండే దేశ భక్తి, సేవాభావం అలవర్చుకోవాలని, దేశ రక్షణకు అంకితమైన సైనికుల కుటుంబాల సహాయార్థం ఎన్.సి.సి. క్యాడేట్స్ ఎక్కువ మొత్తంలో విరాళాలు సేకరించాలని సూచించారు. శత్రు దేశాల నుండి రక్షణన కల్పిస్తున్న మన సైనికులకు ఎంత విరాళాలు అందజేసిన తక్కువేనని, ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని భాగస్వాములు కావాలనీ పిలుపునిచ్చారు. 5 ఎన్.సి.సి. క్యాడేట్ జట్లు పట్టణంలోని ప్రధాన కూడళ్లలో, ప్రభుత్వ కార్యాలయాలు, అనుభంద సంస్థలు, దుకాణాలు, బస్టాండ్, రైల్వే స్టేషన్ లలో పౌరుల చొక్కాలకు స్టిక్కర్లు అతికించి విరాళాలు సేకరించి సైనిక సంక్షేమ సహాయ నిధి ఖాతాలో జమచేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ క్యాడెట్‌లను కలెక్టర్ అభినందించారు. ఉదార దాతలు తరువాత రోజులలో సైతం డి.డి. లేదా చెక్కు ద్వారా "డైరెక్టర్, సైనిక వెల్ఫేర్, హైదరాబాద్-82," గారి పేరున జమచేయవచ్చని తెలిపారు. 80+ (ం) సెక్షన్ 1961 ఆదాయ చట్టం ప్రకారం సహాయ నిధి మొత్తానికి పన్ను మినహాయింపు ఉందనీ ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రాంతీయ సైనిక సంక్షేమాధికారి స్రవంతి (ఇంచార్జ్), మాజీ సైనికులు శంకర్ దాస్, దేవన్న, అశోక్, ఎస్.సి.సి. క్యాడేట్స్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## తొలి దశ ర్యాండమైజేషన్ పూర్తి

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**
కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శుక్రవారం ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. మొదటి విడతలో గ్రామ పంచాయతీ ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు తొలి దశ ర్యాండమైజేషన్ మండలాల వారిగా నిర్వహించారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ర్యాండమైజేషన్ ప్రక్రియ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాల్లో ఎన్నికల విధులు నిర్వహించేందుకు సరిపడినంత మంది పిఓ, ఓపిఓ లను నియమించనున్నారు. ఎన్నికల నిర్వహణకు సిబ్బంది అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అవసరానికి 20 శాతం అదనంగా అధికారులను నియమించుకున్నట్లు పేర్కొన్నారు. దీనిద్వారా ఎన్నికల నిర్వహణలో అధికారుల కొరత తలెత్తకుండా ఉంటుందని అన్నారు. ర్యాండమైజేషన్ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిపిఓ శ్రీనివాస్, డిఈఓ భోజన్న, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## లోతర్రే గ్రామ అభివృద్ధికి కృషి

**జన్నారం, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలోని లోతర్రే గ్రామ అభివృద్ధికి సహకరిస్తానని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. లోతొర్రే గ్రామ పంచాయతీ ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ బోడ శంకర్, ఉపసర్పంచ్ మండాడి, వార్డు మెంబర్లు శుక్రవారం ఉట్నూర్ క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

**జన్నారం, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**
నేతకాని మహార్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాయిని ప్రసాద్ నేత ఆధ్వర్యంలో మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జి భూక్యా జాన్సన్ నాయక్ సమక్షంలో మహమ్మదాబాద్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి రామటేంకి శంకర్ గెలుపు కోసం కృషి చేయాలని జాన్సన్ నాయక్ వారికి సూచించారు. అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందే విధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో రమేష్, ఇమామ్, కాజు మియా, సాయిలు, పద్మ, యుగంధర్, హసన్ భాయ్, దుర్గం శివ, సునారికారి కార్తీక్ నీలం గంగాధర్ ఎండి మైబెలి, అన్వర్ పాషా ఫయాజ్ హైమత్ దుర్గం వినోద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన



యుగేందర్, కార్తీక్, కిష్టయ్య, ఎండి సంరైనలకు జాన్సన్ నాయక్ శుభాకాంక్షలు తెలిపారు.



### నామినేషన్ల ప్రక్రియ

## ప్రశాంతంగా సాగుతోంది

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**ముథోల్, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ఎటువంటి అంతరాయాలు లేకుండా పూర్తిగా ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం బైంసా మండలం మాటేగాం గ్రామంలోని నామినేషన్ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. మూడవ దశ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించిన కలెక్టర్, నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులతో మాట్లాడారు. బ్యాంకు ఖాతాల తెరవడంలోనూ, కుల ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియలోనూ, అలాగే నామినేషన్ కేంద్రాల్లోనూ ఎటువంటి ఇబ్బందులు ఎదురయ్యాయా అని అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థుల నుంచి వచ్చిన స్పందన ఆధారంగా ఫీల్డ్ స్థాయిలో అన్ని శాఖలు సమన్వయంతో వ్యవహరిస్తున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా, ఇప్పటి వరకు స్వీకరించిన నామినేషన్ పత్రాలకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించి, నిబంధనల ప్రకారం నమోదులు సక్రమంగా జరుగుతున్నాయో లేదో తనిఖీ చేశారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఎక్కడైనా చిన్న సమస్య వెలుగు చూసినా వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఎంపీడీఓ నీరజ్ కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన పనులు త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి**

**తిర్యాణి, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో రహదారులు భవనాలు, పంచాయితీ రాజ్, విద్య, గిరిజన సంక్షేమ శాఖ, ఇంజనీరింగ్ అధికారులు, ఈడబ్ల్యూఐడిసి ఇంజనీరింగ్ అధికారులతో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలను కల్పించే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. జిల్లాలోని అన్ని యాజమాన్యాల క్రింద ఉన్న పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ



విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, అదనపు గదుల నిర్మాణం, పాఠశాల భవనాల మరమ్మత్తులు, ఇతర అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని తెలిపారు. బనీతి అయోగ్ కార్యక్రమం క్రింద మంజూరైన పాఠశాలలు, అంగన్వాడి భవనాల నిర్మాణ పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ ఎన్నికల్లో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకం

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా


**ఆదిలాబాద్, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

గ్రామ పంచాయతీ ఎన్నికల విధుల్లో స్టేజ్-2 రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శుక్రవారం జడ్పీ సమావేశ మందిరంలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల స్టేజ్- 2 రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామపంచాయతీ మొదట విడత ఎన్నికల నిర్వహణలో భాగంగా ఇంద్రవెల్లి, ఉట్నూర్, నార్నూర్, గాదిగూడ, సిరికొండ, ఇచ్చోడ మండలాల్లోని స్టేజి -2 రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైందని, ప్రతి అంశాన్ని క్షున్నంగా పర్యవేక్షించాలని అన్నారు. ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఇవ్వడంతోపాటు ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించి ఫలితాలు టీ-పోల్ పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. నిర్ణిత ప్రొఫార్మాల ప్రకారం పత్రాలను 3 కవర్‌లలో నింపి రెసెప్షన్ కేంద్రంలో అందజేసే బాధ్యత రిటర్నింగ్ అధికారులదేనని వివరించారు. అదేవిధంగా పోలింగ్ కేంద్రాలను పరిశీలించడం, అభ్యర్థుల మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ నిబంధనల పరిశీలన, ఖర్చుల వివరాలు నమోదు, పోలింగ్ మెటీరియల్, బ్యాలెట్, ఇతర సంబంధిత అంశాలను పర్యవేక్షించాల్సిన బాధ్యత వారిదేదని తెలిపారు. ఈ నెల 10 వ తేదీన పోలింగ్ కేంద్రానికి చేరుకుని 11వ తేదీ ఉదయం 6 గంటల నుంచి ఒంటి గంట వరకు పోలింగ్ నిర్వహించాలని, మధ్యాహ్నం 2 గంటల నుండి వార్డుల వారిగా కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించాలన్నారు. చివరగా సర్పంచ్ ఎన్నిక అనంతరం ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించాలని తెలిపారు. సర్పంచ్ బ్యాలట్ గులాబీరంగుతో, వార్డు మెంబర్ బ్యాలట్ తెలుపు రంగుతో ముద్రించడం జరిగిందని, కౌంటింగ్ ప్రక్రియలో జాగ్రత్తలు వహించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు నంబరింగ్ వేయాలని, ఎక్కువ వార్డులు ఉన్న పోలింగ్ కేద్రాల వద్ద హెల్ప్ డెస్క్‌ల ద్వారా ఓటర్లకు సమాచారం తెలియజేయాలని సూచించారు. మొదటి విడతలో 32 పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయని, స్టేజ్- టు అధికారులు ఈ ప్రకియ చేపట్టే అవసరం లేదని తెలిపారు. మొదటి విడత గ్రామా పంచాయితి ఎన్నికల్లో పాల్గొనే సిబ్బందికి రేపటి నుండి 8 తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరిగిందని, ఆయా ఫెలిసిటేషన్ కేంద్రాల్లో ఫారం -14 నింపి ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు టి. వెంకన్న, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా శిక్షణ నోడల్ అధికారి మనోహర్, డీపీఓ రమేష్, డిఎల్పీఓ ఫణీందర్, మాస్టర్ ట్రైనర్ లక్ష్మణ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# శాంతిఖనిలో బొగ్గు ఉత్పత్తి పునరుద్ధరణకు ఐఎన్‌టీయూసీ కృషి

## ఐఎన్‌టీయూసీ నేత కాంపల్లి సమ్మయ్య



**బెల్లంపల్లి, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

శాంతిఖని బొగ్గుగనిలో ఉత్పత్తి పునరుద్ధరణ అయ్యేలా ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ కృషి చేస్తారని ఐఎన్‌టీయూసీ కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపల్లి సమ్మయ్య, కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీరం శెట్టి నరేందర్ అన్నారు. శుక్రవారం శాంతిఖనిలో జరిగిన గేట్ మీటింగ్ లో ఆయన మాట్లాడారు. శాంతిఖని గనిలో ఉత్పత్తిని తిరిగి ప్రారంభించే బాధ్యతను తాము తీసుకుంటామన్నారు. శాంతిఖని గనిలో ప్రస్తుత పరిస్థితికి స్థానిక యజమాన్య నిర్లక్ష్య వైఖరి, అసమర్ధతే కారణమని విమర్శించారు. శాంతిఖని కార్మికులకు అండగా ఐఎన్‌టీయూసీ తోడుగా ఉంటుందన్నారు. గత 30 రోజులుగా శాంతి ఖని గనిలో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయిందన్నారు. జేఏఎంఎస్ సంస్థకు అప్పజెప్పిన కాంట్రాక్టు పనులు పూర్తవుతున్న సమాచారం ముందుగానే తెలిసినప్పటికీ, ఎందుకు చర్యలు తీసుకోలేదో స్థానిక యజమాన్యం చెప్పాలన్నారు. సంవత్సరాల తరబడి ఈ గనిలో పాతుకుపోయిన కొంతమంది అధికారులు తమ అనుచరులను కాపాడుకోవడానికి, వారికి లబ్ధి చేకూర్చడానికి ప్రయత్నాలు చేయడం తప్ప, గని పూర్వవైభవం కోసం గనిని కాపాడుకోవడానికి చర్యలు తీసుకోలేదన్నారు. అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా 430 మంది కార్మికుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారే పరిస్థితి నెలకొన్నదన్నారు. కనీసం బెల్టు క్లీనింగ్ కూడా చేయలేని దుస్థితిలో స్థానిక యజమాన్యం ఉండడం బాధాకరమన్నారు. ఎక్కడి పంపులు అక్కడే ఆగిపోవడం పంపులను రిపేరు చేయించడంలో ఆలసత్వం వహించారన్నారు. ఉత్పత్తి జరగడంలేదని సాకుతో కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తే ఐఎన్టియుసి చూస్తూ ఊరుకోమన్నారు. టైమింగ్ విషయంలో ఒత్తిడి తీసుకురావడం అధిక పనివారాన్ని పెంచడం, అండర్ గ్రౌండ్‌లో తాగునీటి సదుపాయం కల్పనలేదన్నారు. ఇబ్బందులకు గురి చేయడం పంప్ ఆపరేటర్లకు రన్నింగ్ చార్జి బ్యాక్ షిఫ్టలో రన్నింగ్ చార్జ్ రెస్టులను ఇవ్వడంలేదన్నారు. సమావేశంలో ఏరియా కార్యదర్శి కె ఓదేలు, కేంద్ర కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి డి.శంకరరావు పాల్గొన్నారు.



# అభ్యర్థులు ఎన్నికల నియమావళిని పాటించాలి

**ఆదిలాబాద్, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులంతా ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని వ్యయ పరిశీలకులు విజయ అభ్యర్థులకు సూచించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడతలో సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులకు గాదిగూడ, నార్నూర్, ఇంద్రవెల్లి, ఉట్నూర్ మండలాలలో వ్యయ పరిశీలకులు ఎల్. విజయ పరిశీలించి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థులతో ఆమె మాట్లాడుతూ, పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ ఎన్నికల నియమావళిని అనుసరించి తప్పనిసరిగా వారి వ్యాయాలను తెలియజేయాలని తెలిపారు. సహాయ వ్యయ పరిశీలకులకు రోజువారిగా అభ్యర్థుల ఖర్చుల వివరాలను అందజేయాలని చెప్పారు. లేనిపక్షంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరించని అభ్యర్థులు ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు.

# 'పంచాయతీ' కోసం దుబాయ్ నుంచి వచ్చి

**నార్నూర్, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

ఎన్నికల్లో పోటీ చేయాలనే ఉత్సాహం ఉంటే ఏమైనా చేయొచ్చు అనడానికి నిదర్శనం ఈ సంఘటనే. వివరాల్లోకి వెళితే.. నార్నూర్ మండలంలోని మలంగి గ్రామానికి చెందిన యువకుడు పవార్ చరణ్ దాస్ ఉపాధి కోసం ఏడాది క్రితం దుబాయ్‌కి వెళ్ళాడు. కాగా స్థానిక సంస్థల ఎన్నికల్లో మలంగి గ్రామ పంచాయతీ సర్పంచ్ సీటు ఎస్టీ జనరల్ కావడంతో ఎన్నికల్లో పోటీ చేయాలనే ఉత్సాహంతో హుటాహుటిన గ్రామానికి తిరిగి వచ్చాడు. సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచాడు. మార్పు కావాలి అభివృద్ధి జరగాలని నినాదంతో ప్రచారంలో ముందుకెళ్తున్నాడు. తనను గెలిపిస్తే కొత్త ఆలోచనలతో గ్రామ అభివృద్ధి జరుపుతానని చెబుతున్నారు.

# సినిమా పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**ఆసిఫాబాద్, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య జీవిత చరిత్ర ఆధారంగా రూపొందుతున్న సినిమా పోస్టర్‌ను జిల్లా కేంద్రంలోని భీంరావ్ పిల్లల పార్కులో అమరవీరుల స్థూపం వద్ద ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్, నాయకురాలు మర్సకోల సరస్వతి, గంధం శ్రీను, నిస్సార్ భాయ్, జీవన్, సినిమా టీమ్ సభ్యులు పాల్గొన్నారు.



# తాండూర్ నుంచి శబరిమలకు సైకిల్ యాత్ర



**తాండూర్, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా తాండూర్‌లో అయ్యప్ప మాల ధరించిన ఓ భక్తుడు శుక్రవారం శబరిమలకు సైకిల్ యాత్ర చేపట్టారు. తాండూర్ మండలం తంగళ్లపల్లి గ్రామానికి చెందిన బాణాల వంశీకృష్ణ అనే అయ్యప్ప భక్తుడు మాలధారణ ధరించారు. శబరిమలకు సైకిల్ పై వెళ్లాలని ఈ భక్తుడు నిర్ణయించుకున్నాడు. మండల కేంద్రం ఐబీలో ఆంజనేయస్వామి ఆలయం ప్రాంగణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో వీరి యాత్ర విజయవంతంకావాలని తోటి స్వాములతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామియే శరణమయ్యప్ప అంటూ శరణు ఘోషతో సైకిల్ యాత్రతో శబరిమలకు బయలుదేరుతున్న వంశీకృష్ణ స్వామిని కుటుంబ సభ్యులతో పాటు అయ్యప్ప స్వాములు సాగనంపారు. ఈనెల శురిమలలో నిర్వహించే పడిపూజ కార్యక్రమానికి అక్కడికి చేరుకుంటారన్నారు.

# మీ నామినేషన్ విత్‌డ్రా చేసుకోండి

**చింతలమానేపల్లి, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం రన్‌వెల్లిలో గ్రామ సర్పంచ్ నామినేషన్ వేసిన అభ్యర్థి నామినేషన్ విత్‌డ్రా చేసుకోవాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని దళం పేరుతో ఓ ఉత్తరం రావడం కలకలం రేపింది. రన్‌వెల్లి సర్పంచ్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మద్దతుతో జాడి దర్శన అనే మహిళ నామినేషన్ వేసింది. దర్శన మామ బాబు పశువుల కాపరి కావడంతో పశువులు మేపేందుకు ప్రాణహిత కెనాల్ వద్దకు వెళ్లాడు. గురువారం సాయంత్రం సమయంలో బైక్‌పై వచ్చిన వ్యక్తి బాబు తలకు తుపాకి గురి పెట్టి తాను ఇచ్చిన ఉత్తరాన్ని కొడుకు రంజిత్ (దర్శన భర్త)కు ఇవ్వాలని బాబును బెదిరించాడు. బాబు భయంతో ఊర్లోకి పరిగెత్తి కుటుంబ సభ్యులకు విషయం తెలిపాడు. దీంతో వారు కౌటాల సీఐ సంతోష్‌కు ఫిర్యాదు చేశారు. సీఐ సంతోష్ శుక్రవారం రన్‌వెల్లి



గ్రామానికి వెళ్లి దర్శన, ఆమె కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఎన్నికల సమయంలో కావడంతో లోతుగా దర్యాప్తు చేపడుతున్నామని, ఎలాంటి భయాందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని బందో బస్తు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప రన్‌వెల్లి గ్రామానికి వెళ్లి సర్పంచ్ అభ్యర్థి దర్శన కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. శుక్రవారం సాయంత్రం పోలీసులు గ్రామంలో కవాతు నిర్వహించారు.

**దళం పేరుతో వచ్చిన లేఖ..**

ఎలక్షన్‌లో పోటీ చేసే వారు నామినేషన్ లోపే రెండు లక్షలు ఖర్చు చేశారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు కోసం నోటు ఇచ్చి గెలవాలనుకుంటున్నారు. అందు కోసం మీకు హెచ్చరికగా ఉత్తరం రాస్తూ నామినేషన్ విత్‌డ్రా చేసుకోవాలని మా దళం హెచ్చరిక. నాకు ప్రజల ఆదరణ ఉందని, ప్రజలతో గాని పోలీసులను గాని సంప్రదిస్తే తదుపరి పరిణామాలు తీవ్ర స్థాయిలో ఉంటాయని రాశారు.



## 'గులాబీ' అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి

**తిర్యాణి, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

పంచాయతీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించేలా ప్రతీ కార్యకర్త కృషి చేయాలని ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జగదీష్ పిలుపునిచ్చారు. మండలంలోని కుంటగూడ, తోయరేటి, బందర్ ఘాట్ గ్రామాలకు నుంచి సుమారు 60 మందికి పైగా ఆయా పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, సాధారణ ప్రజల మద్దతు బీఆర్‌ఎస్ వైపే ఉందన్నారు. ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకోవడమే అధినేత కేసీఆర్ సంకల్పమన్నారు.

## పరిశీలించి.. సూచనలు చేసి..



**తిర్యాణి, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పటు చేసిన పోలింగ్ కేంద్రాలను అదనపు కలెక్టర దీపక్ తివారి శుక్రవారం పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. మండలంలోని గిన్నెధరి, తిర్యాణి మండల కేంద్రంలో కొనసాగుతున్న నామినేషన్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది అందించే ఎన్నికల సామగ్రిని కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలకు ఏ ఇబ్బంది కలగకుండా మూడో దశ ఎన్నికలను నిర్వహించడానికి ప్రణాళికను రూపొంచామని తెలిపారు. దూరమున్న పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని పంపించడానికి పారెస్టు వాహనాలను వాడుతున్నామన్నారు. అదే విధంగా పోలింగ్ కేంద్రాలకు దూరంగా ఉన్న ప్రజలను తరలించడానికి ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. వృద్ధులు, దివ్యాంగులకు పోలింగ్ కేంద్రాల వద్ద వీల్ చైర్ సౌకర్యాన్ని కల్పిస్తామని తెలిపారు. ఎంపీడీవో మల్లేష్, ఎంపీవో ప్రశాంత్, ఏఈ సువాస్, నీతి ఆయోగ్ ప్రత్యేకాధికారి బాలరాజు, సిబ్బంది ఉన్నారు.

## రైతులను మోసం చేస్తే క్రిమినల్ కేసులు తప్పవు

**నిర్మల్, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**



నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో ప్రైవేట్ వ్యాపారులు ధాన్యం తూకాల్లో మోసాలకు పాల్పడితే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకునేలా పోలీసులకు ఫిర్యాదు చేస్తామని మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో కొందరు వ్యాపారులు వరి, మొక్కజొన్న ఇతర పంటల కొనుగోళ్ల తూకంలో మోసం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. మార్కెట్ కమిటీ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి రైతులకు ప్రయోజనం చేకూర్చేలా చూడాలని తెలిపారు.

## సామాజిక కార్యక్రమాల్లో మరింత పాలుపంచుకోవాలి

**జైనూర్, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**



గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు విద్య పరంగా ఆదుకునేందుకు మరింత మంది సామాజిక సేవకులు ముందుకు రావాలని మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ అబుతాలిబ్ సూచించారు. శుక్రవారం జైనూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉర్దూ పాఠశాలలో సామాజిక కార్యకర్త ఖాజా ఖలీల్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉర్దూ పాఠశాల ఉన్నతికరణ విషయంలో ఖాజా ఖలీల్ చాలా కృషి చేశారని కొని ఆడారు. వెనుకబడిన ఆసిఫాబాద్ జిల్లాలో విద్యాపరంగా సేవలు అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్ద ఫాజిల్ బియబాని, సన్ రైజ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ జమీల్, మాజీ ఎంపీటీసీ అజు లాలా, మాజీ ఉపసర్పంచ్ షేక్ అబ్బు, మైనారిటీ నాయకులు షేక్ ఇక్బాల్, మౌలాన దస్తగిర్,హాఫిజ్ మునీర్ అహ్మద్, మొహసీన్ ఖాన్, పాఠశాల ప్రిన్సిపాల్ ఆయేషా, ఉపాధ్యాయులు నాజిమ, సోము, సత్తార్, తదితరులున్నారు.

### రెండు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలను

## అప్‌గ్రేడ్ చేయనున్న హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్

**ఆదిలాబాద్, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, తన కార్పొరేట్ సామాజిక బాధ్యత గొడుగు బ్రాండ్ పరివర్తన్ కింద, తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లాలోని రెండు ప్రభుత్వ పాఠశాలల పునరుద్ధరణకు నేడు శంకుస్థాపన చేశామని ప్రకటించింది. ఆదిలాబాద్ పట్టణంలోని విద్యానగర్‌లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మహాలక్ష్మివాడలోని పాఠశాలలో సమగ్ర మౌలిక సదుపాయాలను ఉన్నతీకరించేందుకు బ్యాంక్ మద్దతు ఇస్తోంది. ఈ ఉన్నతీకరణలో తరగతి గదులు, ఐటీ సౌకర్యాలు, ప్రయోగశాలలు, ఆట స్థలాలు, పారిశుధ్య యూనిట్లు, తాగునీటి వ్యవస్థ తదితరాలు ఉన్నాయి. సీఎం రేవంత్ రెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా ఈ ప్రకటన చేశారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే పాయల్ శంకర్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, రీజినల్ హెడ్ వెంకటేష్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ లిమిటెడ్ జోనల్ హెడ్ కరుణాకర్ రెడ్డి శంకుస్థాపన కార్యక్రమానికి హాజరయ్యారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, తన కార్యక్రమాల అమలు భాగస్వామి లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్‌తో కలిసి, మౌలిక సదుపాయాల అంతరాలను గుర్తించేందుకు రెండు పాఠశాలల వివరణాత్మక అంచనాను చేపట్టింది. తన పాత్రలో భాగంగా, లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్‌తో భాగస్వామ్యంతో పునరుద్ధరణకు బ్యాంక్ నిధులు సమకూర్చడంతో పాటు పనుల పర్యవేక్షణను నాణ్యమైన అమలును నిర్ధారిస్తుంది. ఇక్కడ 850 కన్నా ఎక్కువ మంది ప్రస్తుత విద్యార్థులు, రాబోయే ఏడాదుల్లో ఇంకా చాలా మంది, విద్యా, సహ-పాఠ్యాంశ అభివృద్ధికి మద్దతు ఇచ్చే సురక్షితమైన, మరింత ప్రభావవంతమైన అభ్యాస వాతావరణాల నుంచి ప్రయోజనం పొందుతారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తెలంగాణ బ్రాంచ్ బ్యాంకింగ్ హెడ్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ, "తెలంగాణ వ్యాప్తంగా, సమగ్రమైన బ్యాంకింగ్ సేవలను అందించేందుకు మేము అంకితభావంతో ఉంటూ, అందరికీ సేవల అందుబాటును నిర్ధారిస్తాము. సామాజికంగా బాధ్యతాయుతమైన కార్పొరేట్ పౌరుడిగా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రాష్ట్రంలోని వ్యక్తులు, కుటుంబాలలో అర్థవంతమైన మార్పు తీసుకురావడంపై సమానంగా దృష్టి సారించాము. ఆదిలాబాద్‌లోని రెండు ప్రభుత్వ పాఠశాలల పునరుద్ధరణ ఈ దిశలో ఒక అర్థవంతమైన అడుగు కాగా, సమాజ స్థాయిలో ప్రభావాన్ని చూపడంలో వారి భాగస్వామ్యం కోసం జిల్లా పరిపాలనకు మేము కృతజ్ఞతలు తెలుపుతున్నాము" అని పేర్కొన్నారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లో కార్పొరేట్ సామాజిక బాధ్యతల విభాగాధిపతి నుస్రత్ పఠాన్ మాట్లాడుతూ, "సామాజిక పరివర్తనకు విద్య అత్యంత బలమైన లివర్లలో ఒకటి. పరివర్తన్ ద్వారా, ప్రతి బిడ్డకు పెరగడానికి, నేర్చుకోవడానికి, అభివృద్ధి చెందడానికి సమాన అవకాశం ఉండేలా తక్కువ సేవలు అందుతున్న ప్రాంతాలలో నాణ్యమైన అభ్యాస వాతావరణాలను నిర్మించడంలో సహాయపడటం మా లక్ష్యం. పరివర్తన్ అనేది సమ్మిళిత వృద్ధికి మా నిబద్ధత" అని వివరించారు. దీని ద్వారా బ్యాంక్ ఆరు ప్రధాన కార్పొరేట్ సామాజిక బాధ్యతల దృష్టి ప్రాంతాలతో సమలేఖనం చేయబడింది. ఈ పాఠశాలలు పరివర్తన్ ప్రమోషన్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఫోకస్ ఏరియా కిందకు వస్తుండగా, ఇది స్కాలర్‌షిప్‌లు, పాఠశాల మౌలిక సదుపాయాలు, డిజిటల్ లెర్నింగ్ ద్వారా విద్య నాణ్యతను బలోపేతం చేస్తుంది. ఈ విభాగంలో బ్యాంక్ 29,000 కన్నా ఎక్కువ స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేయగా, 2,600 కన్నా ఎక్కువ స్మార్ట్ పాఠశాలలను నెలకొల్పింది. ఐదు కార్పొరేట్ సామాజిక బాధ్యతల విభాగాలలో గ్రామీణాభివృద్ధి, నైపుణ్య శిక్షణ, జీవనోపాధి మెరుగుదల, ఆరోగ్య సంరక్షణ, పరిశుభ్రత, ఆర్థిక అక్షరాస్యత, చేరిక, సహజ వనరుల నిర్వహణ ఉన్నాయి.



## రాజురా సర్పంచ్ ఏకగ్రీవం

**బోథ్, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

బోథ్ నియోజకవర్గంలోని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సొంత గ్రామం రాజురా గ్రామ పంచాయతీలో సర్పంచ్, ఉప సర్పంచ్, 8 వార్డు మెంబర్లను గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సర్పంచ్‌గా జాదవ్ స్వరాజి, ఉప సర్పంచ్‌గా రాథోడ్ బాపురావు, వార్డు సభ్యులు మీరాబాయి రాథోడ్, జాదవ్ సంజుల, రెనా బాయి, అశోక్ జాదవ్, మెగాజీ, రాథోడ్ బాపురావు, అడ్లూరి సాయమ్మ, రాథోడ్ అమర్సింగ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్‌లను శుక్రవారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సన్మానించి, అభినందించారు.

## సైబర్ నేరాలపై అవగాహన




**నిర్మల్, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం సైబర్ నేరాలు, చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు. సైబర్ పోలీస్ సిబ్బందితోపాటు నారి శక్తి పోలీసులు ఆయా ప్రభుత్వ పాఠశాలలో మహిళా సంఘాల వద్ద బస్టాండ్లలో వివిధ ప్రాంతాల్లో సమాజంలో జరుగుతున్న ఆర్థిక నేరాలు వాటి నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పోలీసులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్‌లో రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలు

**ఆదిలాబాద్, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

10వ తెలంగాణ వింటర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ ఆదిలాబాద్‌లో నిర్వహించనున్నట్లు జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు సాయిని రవికుమార్ తెలిపారు. ఈ నెల 7న జిల్లా స్థాయి, 8, 9వ తేదీలలో రాష్ట్ర స్థాయి పోటీలు జరగనున్నాయన్నారు. పోటీల్లో పాల్గొనే వారి వయస్సు ప్రకారం 5 గ్రూపులుగా విభజించినట్లు తెలిపారు.

# ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

## కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి



**ఆసిఫాబాద్, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

పంచాయతీ ఎన్నికల నిర్వ హణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యా ధికారి దీపక్ తివారి అన్నారు. శుక్రవారం తిర్యాణి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లు, రికార్డులను పరిశీలించి ఎన్నికల సంబంధిత విధులు, శిక్షణ కార్యక్రమాల నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. నామినేషన్ దాఖలు దాదాపుగా పూర్తి అయినందున ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి నామినేషన్లను పరిశీలించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య భవనం నిర్వహణ, మహిళా స్వయం సహాయక సంఘా ల కార్యకలాపాలపై సమీక్షించి పొదుపు సంఘాల ఆర్థిక కార్యకలాపాలను ప్రోత్సహించాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక చేయూత పథకాలను సక్రమంగా అమలు చేస్తూ మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ప్రధానమంత్రి జన్ మన్ పథకం క్రింద మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. గర్భిణు లు, బాలింతలు, పిల్లలు, కిశోర బాలికల సం క్షేమంలో భాగంగా సకాలంలో మెనూ ప్రకా రం పౌష్టిక ఆహారాన్ని అందించాలని, గర్భిణులు గర్భస్థ సమయంలో పాటించవలసిన జాగ్రత్తలను వివరించాలని, సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎదుగుదల లోపం గల పిల్లలను గుర్తించి సాధారణ స్థితికి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పి.వి.టి.జి. (ముఖ్యంగా ప్రమాదంలో ఉన్న గిరిజన సమూహాలు) లబ్ధిదారులకు ప్రభు త్వ పథకాలు సక్రమంగా అందేలా చూడాలని తెలిపారు. మండలంలోని రాళ్ల కన్నెపల్లి గ్రామంలో గల ప్రాథమిక, ప్రాథమికోన్నత ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, రిజిస్టర్లు, మధ్యా హ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు.



## ఆటోను ఢీకొన్న ట్రాక్టర్

**ఖానాపూర్, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

ఖానాపూర్ పట్టణ సమీపంలో ప్రయాణికుల ఆటోను ట్రాక్టర్ ఢీకొనడంతో పలువురు గాయపడ్డారు. గాయ పడిన వారికి స్థానిక ఆసుపత్రిలో చికిత్స అందించి, మరికొందరిని నిర్మల్ జిల్లా జనరల్ ఆసుపత్రికి తర లించారు. ఇసుక, మట్టి లోడుతో వెళ్తున్న ట్రాక్టర్లకు నంబర్ ప్లేట్లు, రేడియం లేకపోవడం వల్లే ఇలాంటి ప్ర మాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపించారు. పోలీసులుకేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థులు



**మంచిర్యాల, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తరపున రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ముత్యం బుచ్చన్న శుక్ర వారం తెలిపారు. ఈ నెల 6 నుంచి 8వ తేదీ వరకు మహబూబాబాద్ జిల్లా గార్ల గ్రామంలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి అక్షిత్, అశ్విని, ఎం సుష్మిత, పి స్నేహచైత్రలు పాల్గొంటారన్నారు. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ బుచ్చన్న తో పాటు డిఐఈఓ అంజయ్య, ఉమ్మడి ఆదిలాబాద్ కళాశాల క్రీడల సమాఖ్య కార్యదర్శి బాబురావు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పిడిఎన్ సుదీప్, కళాశాల అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు.

## ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



**బోథ్, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

స్థానిక ఎన్నికల నేపథ్యంలో గులాబీ పార్టీలో చేరికల జోష్ కొనసాగుతోంది. బోథ్ మండల కేంద్రానికి చెందిన హమాలి కూలీలతో పాటు 50 మంది యువకులు శుక్రవారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## గంజాయి మొక్కలు పట్టీవేత

**ఇంద్రవెల్లి, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

ఇంటి పెరట్లో గుట్టు చప్పుడు కాకుండా గంజాయి మొక్కలు పండిస్తున్న ఒక్కరి పై కేసు నమోదు చేసిన ఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది. శు క్రవారం ఎస్సై సాయన్న తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కేస్లాపూర్ గ్రామానికి చెందిన మెస్రం రాంజీ (29)తన ఇంటి పేరట్లో 3 గంజాయి చెట్లను సాగు చేస్తున్నాడని, పక్కా సమాచారం మేరకు గంజాయి సాగు చేస్తున్న ప్రదేశంలో సందర్శించి, గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. గంజాయి మొక్కల విలువ సుమారు రూ. 30, 000 ఉంటుందన్నారు. ఈ మేరకు మెస్రం రాంజీ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# గ్రామాభివృద్ధే ధ్యేయంగా ముదుకు

## గిర్మాయి చిన్న దేవన్న సర్పంచ్ అభ్యర్థి



**లోకేశ్వరం, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

లోకేశ్వరం మండలంలోని కనకాపూర్ గ్రామానికి బీసీ జరల్ రిజర్వేషన్ కేటాయించ బడింది. దీంతో గ్రామ పంచాయతీ సర్పంచ్ బరిలో గ్రామానికి చెందిన.. గిర్మాయి చిన్న దేవన్న సర్పంచ్ అభ్యర్థి. నిలువను న్నారు.వారికి గతంలో రాజకీయ, రైతుగా పని చేస్తూ గ్రామంలోని అన్ని వర్గాల వారితో కలిసిపోయే అభ్యర్థి.ప్రస్తుత సర్పంచ్ ఎన్నికల బరిలో నిలవ డానికి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గిర్మా యి చిన్న దేవన్న సర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతూ...గత పంచాయతీ ఎన్నికలో సర్పంచ్‌లుగా గెలిచిన అభ్యర్థులు గ్రామాభి వృద్ధికి కృషి చేయలేరని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధే ధ్యేయం గా అందరి సహాయంతో ముందుకు సాగుతూ అన్ని విధాలు గా అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉన్నానని గ్రామ స్తులకు విజ్ఞప్తి చేస్తున్నారు.అందరి భావాలను అర్థం చేసుకునే తనను రానున్న ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు.గ్రామ ప్రజల ఆశీర్వాదం తనవెంటే ఉందని పూర్తి నమ్మకం ఉందన్నారు. అదేవిధంగా వారు సైతం నాపై చూపిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సేవ చేస్తూ ఎల్లప్పుడు వారి రుణపడి ఉంటానని తెలిపారు. అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆ యా రంగాల వారి సమస్యలను పరిష్కరిస్తూ గ్రామాన్ని అభి వృద్ధి బాటలో నడిపిస్తానని ధీమా వ్యక్తం చేశారు. గ్రామ అభి వృద్ధికై గ్రామస్తులు తనను ఆశీర్వ దించి సర్పంచ్ గా గెలిపిం చాలని ఆకాంక్షించారు.తన పై ప్రజలు చూపిన నమ్మకం మేర రానున్న రోజుల్లో అన్ని వర్గాలను కలుపుకుంటూ పోతూ అన్ని రంగాల సమస్యలను పరిష్కరిస్తూ మౌలిక వసతుల కల్పన కొరత లేకుండా చేస్తానిని స్పష్టం చేశారు.

# ముగిసిన మూడో విడత నామినేషన్లు

**ఆసిఫాబాద్, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లాలో శుక్రవారం మూడో విడత సర్పంచ్, వార్డు స్థానాల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పూర్తయింది. మూడో విడతలో జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, రెబ్బన, తిర్యాణి మండలాల్లోని 108 సర్పంచ్ స్థానాలకు, 938 వార్డు స్థానాలకు నామినేషన్లను స్వీకరించారు. బుధ, గురువారల్లో ఆయా మండలాల పరిధిలో మొత్తం సర్పంచ్ స్థానాలకు 226, వార్డు స్థానాలకు 711 నామినేషన్లు దాఖలయ్యాయి. శుక్రవారం చివరి రోజు కావడంతో అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేసేందుకు పోటీ పడ్డారు. దీంతో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ రాత్రి వరకు కొనసాగింది. దాఖలైన నామినేషన్లను శనివారం అధికారులు పరిశీలించనున్నారు. డిసెంబరు 9న నామినేషన్ల ఉపసంహార ణకు గడువు ఉంది. డిసెంబరు 17న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అయా మండలాల పరిధిలోని సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహించి, మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్లు లెక్కించి ఫలితాలు వెల్లడించనున్నారు. కాగజ్‌నగర్ మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియ శుక్రవారం ముగిసింది. కాగజ్‌గర్ మండలంలో 28 గ్రామ పంచాయతీలుండగా సర్పంచి బరిలో ఉండే అభ్యర్థులు, వార్డు సభ్యులు తమ నామినేషన్లను సంబంధిత క్లసర్ అధికారులకు అందజేశారు. చివరి రోజు కావటంతో ఉదయం 10 గంటల నుంచి పోలీసుల గట్టి బందోబస్తు నిర్వహించారు. ఐదు గంటల వరకు క్లస్టర్ గేట్లను మూసివేసి లోపల ఉన్న అభ్యర్థుల ద్వారా దరఖాస్తులు తీసుకున్నారు. రాత్రి 8 గంటల వరకు కూడా నామినేషన్లను అధికారులు తీసుకున్నారు. భట్టుపల్లి, వంజీరి, నజ్రూల్‌నగర్ క్యాంపుల్లో రాత్రి 8 గంటల వరకు కూడా కొనసాగింది. చివరి రోజు అధిక నామినేషన్లు రానున్న నేపథ్యంలో అధికారులు అన్నీ ఏర్పాట్లు చేశారు.

# ఎంపీడీవో కార్యాలయానికి చేరిన బ్యాలెట్ బాక్సులు

**జన్నారం, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

ఎంపీడీవో కార్యాలయానికి బ్యాలెట్ బాక్సులు చేరుకున్నాయి. మొదటి దశ స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా డిసెంబర్ 11న ఎన్నికలు జరగనున్నాయి. దీంతో మంచిర్యాల కలెక్టరేట్ నుంచి ఎంపీడీవో కార్యాలయానికి బ్యాలెట్ బాక్సులు ఎన్నికల సామాగ్రి చేరుకున్నాయి. సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు చేరవేసేలా చర్యలు తీసుకుంటున్నామని ఎంపీడీవో తెలిపారు.




## బ్యాంకర్లు మెరుగైన సేవలందించాలి

**నిర్మల్, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

బ్యాంకులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో బ్యాంకు అధికారులతో జిల్లా స్థాయి కన్సాలిటేటివ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బ్యాంకు అధికా రులు సేవా దృక్పథంతో పనిచేయాలని అన్నారు. సైబర్ నేరాల పట్ల బ్యాంకు సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని వారు. విస్తృత అవగాహన ద్వారానే సైబర్ నేరాలను నియంత్రించవచ్చునని తెలిపారు. బ్యాంకులకు వచ్చే ప్రజలంద రికీ మెరుగైన సేవలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, జిల్లా అధికారులు, బ్యాంకర్లు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మొదటి విడత రాండమైజేషన్ పూర్తి

**ఆసిఫాబాద్, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

రెండో సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్, అదనపు పోలింగ్ అధికారుల మొదటి రాండమైజేషన్ పూర్తి చేశామని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరట్ భవన సముదాయంలో గల వీసీ హాల్‌లో సాధారణ ఎన్నికల పరిశీలకులు శ్రీనివాస్ సమక్షంలో శుక్రవారం పోలింగ్ అదనపు పోలింగ్ అదికారుల మొదటి రాండ మైజేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మూడు విడతలలో నిర్వహించనున్న సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల ఎన్నికల కోసం పొలింగ్, అదనపు పోలింగ్ అదికారుల రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పోలింగ్ అధికారులను కేటాయించామని చెప్పారు.



## కాసిపేటకు చేరుకున్న బ్యాలెట్ బాక్స్‌లు

**కాసిపేట, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా కాసిపేట మండలానికి శుక్రవారం స్థానిక ఎన్నికలకు సంబంధించి బ్యాలెట్ బాక్సులు చేరుకున్నాయి. పోలీస్ బందోబస్త్‌తో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల కోసం 228 పెద్ద బ్యాలెట్ బాక్స్ లు కాసిపేట మండలానికి కేటాయించారు. ఈ మేరకు బ్యాలెట్ బ్యాక్స్ లను కాసిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భద్రపరిచారు. బ్యాలెట్ బాక్స్ లను ఎంపీడీవో కార్యాలయంలో సీల్ చేసి భద్ర పర్చారు. కాసిపేటలో 14వ తేదీన రెండో దశలో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపీవో షేక్ సఫ్దర్ అలీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయ పర్యవేక్షకులు లక్ష్మయ్య, సీనియర్ సహాయకులు ఆకుల లక్ష్మీ నారాయణ, తిరుపతి పాల్గొన్నారు.

## పోలిస్టేషన్ సందర్శించిన విద్యార్థులు



**బెల్లంపల్లి, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలకు చెందిన విద్యార్థులు శుక్రవారం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షనిస్ట్ రోజారాణి ఫిర్యాదుత ఎలా చేయాలి, ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఎలా ఎదుర్కోవాలి అనే విషయాన్ని వివరించారు. సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కల్పించారు. తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. కానిస్టేబుల్ స్టేషన్ రైటర్ రవీందర్ విద్యార్థులకు స్టేషన్‌లోని గదులను, లాకప్ గదిని పరిశీలించారు.

## బాక్సింగ్ క్రీడా జట్ల ఎంపిక



**నిర్మల్, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

69వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం అండర్ 14 బాక్సింగ్ క్రీడా జట్లను ఎంపిక చేశారు. జిల్లాస్థాయి ఎంపిక పోటీలు ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహించినవని జిల్లా విద్యాధికారి భోజన్న తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు నిర్మల్ జిల్లా జట్టుకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. త్వరలో వీరు కుమ్రంభీం అసిఫాబాద్ జిల్లాలో జరిగే ఉమ్మడి అదిలాబాద్ జట్టు ఎంపిక పోటీలలో పాల్గొంటారని నిర్మల్ జిల్లా ఎస్జీఎఫ్, ఎస్ఈసీ తెలిపారు.

## ప్రమాదవశాత్తు పట్టుకొని ఇల్లు దగ్ధం

**బెజ్జూర్, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

ప్రమాదవశత్తు నిప్పంటుకొని ఇల్లు దగ్ధమైంది. బెజ్జూర్ మండలం పెద్ద సిద్దాపూర్ గ్రామానికి చెందిన సిడం రవి చెందిన నివాస గృహం ప్రమాదవశాత్తు నిప్పంటుకొని ఇల్లు దగ్ధమైంది. ఇంట్లో దీపాలు వెలిగించి తలుపులు వేసి పనులకు పోవడంతో ప్రమాదవశాత్తు ఇంటికెళ్ళి పడుకోవడంతో ఇల్లు దగ్ధమైంది. ఇంట్లోనే తినుబండారాలు బట్టలు పూర్తి అయ్యే దగ్ధమయ్యాయి. సుమారు రూపాయలు రెండు లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు. సంఘటన స్థలాన్ని తాసిల్దార్ రామ్మోహన్ రావు, మాజీ సర్పంచ్ రవి సందర్శించారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని తహసీల్దార్ తెలిపారు.

# విజయోత్సవాలు మాని.. వంచన ఉత్సవాలను నిర్వహించుకోండి

**రెండేళ్ల రేవంత్‌రెడ్డి పాలనపై ప్రజల్లో అసంతృప్తి**
**ఇచ్చిన హామీలు ఏమయ్యాయి**
**నిర్మల్‌లో బీజేపీ నేత మహేశ్వర్ రెడ్డి**



**నిర్మల్, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజాపాలన ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి అయిన సందర్భంగా విజయోత్సవాలు నిర్వహించడం మాని వంచన ఉత్సవాలు నిర్వహిస్తే బాగుంటుందని బిజెపి నేత నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ధ్వజమెత్తియారు. శుక్రవారం నిర్మల్ లో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రెండేళ్ల పాలనలో ప్రజలకు ఏమి ఒరగలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆరు గ్యారెంటీలతోపాటు 420 హామీలను ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. వాటిని అమలు చేయడంలో చిత్తశుద్ధి లేని ప్రభుత్వం ప్రజా విజయోత్సవాల పేరుతో ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగాలేదని చెప్తున్న ముఖ్యమంత్రి మంత్రులు విజయోత్సవాల పేరుతో సభలు సమావేశాలు నిర్వహించి ప్రభుత్వాన్ని మరింత ఆర్థిక ఇబ్బందులు పెడుతు న్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలకే గతి లేదని ఆక్షేపించారు. దేవుళ్ళ సాక్షిగా బాండ్ పేపర్లు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోలేని ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి మంత్రులు ప్రజావిశ్వాసాన్ని కోల్పోయారని దుయ్యపట్టారు. ప్రభుత్వ భూముల ను కొన్ని కార్పొరేటర్ సంస్థలకు విక్రయించి కమిషన్ల పేరుతో కోట్లు సంపాదిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో హిట్ పాలసీ వెనుక లక్షల కోట్ల కుంభకోణం ఉందని తెరవెనుక ఎవరు ఉన్నారు బిజెపి త్వరలో బయటపడుతుందన్నారు. మహిళలకు హామీ ఇచ్చిన 2500 పెన్షన్ ఏమైంది అన్నారు. రైతులకు రుణమాఫీ కాలేదని రైతు పెట్టుబడి సాయం అందడం లేదని పండిన పంటకు డబ్బులు చెల్లించే పరిస్థితి ప్రభుత్వం వద్ద లేకపోవడం సిగ్గుచేటు అన్నారు కార్మికులను రైతులను మహిళలను ఉద్యోగులను ప్రభుత్వం మోసం చేసిందని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీ మద్దతుదారులకు ప్రజలు నిలదీసే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఏలేటి సమక్షంలో బీజేపీలో పలువురి చేరిక

**నిర్మల్, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ రూరల్ మండలం సోన్ మండలానికి చెందిన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నేతలు మహేష్ రెడ్డితో పాటు పలువురు గ్రామస్థులు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. శుక్రవారం ఎమ్మెల్యేను కలిసి పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మా ట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో పార్టీ బలపర్చిన అభ్యర్థుల విజయానికి కృషి చేయాని సూచించారు. కార్యక్రమంలో మండల నాయకులు జమాల్, శ్రీనివాస్, గంగాధర్, రాములు, శ్రీనివాస్, బక్కన్న, సాగర్, సుధాకర్, రవి తో పాటు తదితరులు పాల్గొన్నారు.





## ఈవీఎం గోదాము వద్ద పటిష్టమైన బందోబస్తు

**ఆసిఫాబాద్, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచిన గోదాము వద్ద పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఈవీఎం గోదామును జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ... ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాము వద్ద పోలీసు సిబ్బంది సమన్వయంతో పటిష్టమైన బందోబస్తు చేపట్టడంతో పాటు 24 గంటలు సి సి కెమెరాల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. భద్రత సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలుపుతూ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మారేడుమిల్లి ఎన్‌కౌంటర్‌పై నిజనిర్ధారణకు వెళ్లిన విద్యార్థుల అరెస్టులు అప్రజాస్వామికం

### వెంటనే విడుదల చేయాలి
### మానవ హక్కుల వేదిక

**ఉట్నూర్, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

మారేడుమిల్లి ఎన్‌కౌంటర్‌పై నిజ నిర్ధారణ చేసేందుకు బయల్దేరిన వివిధ విశ్వవిద్యాలయాల విద్యార్థి నాయకులను ఆంధ్రప్రదేశ్ పోలీసులు అక్రమంగా నిర్బంధించడం గంభీరమైన ప్రజాస్వామ్య హక్కుల ఉల్లంఘన అని మానవ హక్కుల వేదిక నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు 14 మంది విద్యార్థులను అరెస్టు చేసి, అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించినట్లు వారు తెలిపారు. రాజ్యాంగబద్ధంగా, శాంతియుతంగా నిజ నిర్ధారణకు వెళ్లిన విద్యార్థులను అడ్డుకోవడం, అరెస్టు చేయడం పూర్తిగా అప్రజాస్వామిక చర్య అని వారు పేర్కొన్నారు. మారేడుమిల్లి ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌పై వాస్తవాలను తెలుసుకునే హక్కు ప్రతీ పౌరుడికి ఉందని గుర్తుచేసిన మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఆత్రం భుజంగ్ రావ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య వెంటనే అరెస్టు చేసిన విద్యార్థులను భేషరతుగా విడుదల చేసి, వారికి నిజ నిర్ధారణ చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు.



## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**జన్నారం, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండలంలోని బాదంపల్లి రేవులోని వాగులో అక్రమంగా ఇసుక లోడ్ చేసుకుని వెళుతున్న రెండు ట్రాక్టర్లను తమ సిబ్బందితో కలిసి పట్టుకున్నమని ఫ్లయింగ్ స్క్వాడ్ ఎఫ్ఆర్ఓ తెలిపారు. అక్రమంగా ఇసుక రవాణాచేస్తే ఊరుకునేది లేదని ఆయన అన్నారు. అలాగే అక్రమ స్మగ్లింగ్ చేసిన, వన్యప్రాణులను వేటాడిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పట్టుబడిన ట్రాక్టర్లు బాదంపల్లి గ్రామానికి చెందిన పెంచాల శ్రీనివాస్ బెడద లావణ్య పేరుమీద ఉన్నట్లుగా గుర్తించామని ఆయన అన్నారు.





ఉట్నూర్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసు సిబ్బంది

# పక్కాగా నిఘా

**సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద ముమ్మర తనిఖీలు**

- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాపై పోలీసుల డేగ కన్ను
- ఎన్నికల అబ్జర్వర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్‌ల ఏర్పాటు
- పల్లెపోరు నేపథ్యంలో సరిహద్దుల్లో చెక్‌పోస్టుల ఏర్పాటు
- నగదు, మద్యం రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు
- నియమావళి పకడ్బందీగా అమలు
- 50 వేలకు మించి పట్టుబడితే ఆధారాలు చూపాల్సిందే
- రాజకీయ పార్టీలకు కఠిన సమయమే..
- తనిఖీలు ముమ్మరం చేసిన పోలీసు శాఖ అధికారులు

## నిఘా బృందాల పనితీరుపై ఫోకస్

- హోర్డింగులు, ఫ్లెక్సీలు, పోస్టర్లు, వాల్ పేపర్లను తొలగించాలి
- ఎన్నికల సిబ్బంది పకడ్బందీగా విధులను నిర్వహించాలి
- ఎలాంటి ఫిర్యాదులు రాకుండా పనిచేయాలి
- ఉమ్మడి జిల్లా ఎన్నికల పరిశీలకులు
- సమస్యాత్మక ప్రాంతాలపై నిఘా
- మద్యం, డబ్బు తరలింపుపై ప్రత్యేక దృష్టి

**గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిపించేలా జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. జిల్లా సరిహద్దుల్లో భద్రతను కట్టుదిట్టం చేసింది. ఓటర్లను ప్రలోభ పెట్టే మద్యం, డబ్బు, ఇతర సామగ్రి జిల్లాలోకి రవాణ కాకుండా చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు.** చెక్‌పోస్టుల వద్ద పోలీసులు, ఇతర శాఖల అధికారుల సమన్వయంతో నిరంతరంగా తనిఖీలు ముమ్మరంగా చేపడుతున్నారు. జిల్లాలో మూడు దశల్లో ఈనెల 11, 14, 17 తేదీల్లో పంచాయతీ ఎన్నికలు జరుగనున్నాయి. ఇప్పటికే తొలి, మలివిడతల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ పూర్తి కాగా, తుది విడత ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు, తనిఖీలు నిర్వహిస్తున్నారు. సమస్యాత్మక కేంద్రాలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఇప్పటికే సమస్యాత్మక, నెట్‌వర్క్‌లేని పోలింగ్ కేంద్రాలను గుర్తించి పోలింగ్ రోజు చేపట్టాల్సిన చర్యలపై కార్యాచరణ సిద్ధం చేశారు. నెట్‌వర్క్‌లేని పోలింగ్ కేంద్రాల్లో సూక్ష్మ పరిశీలకులను, సాధారణ పోలింగ్ కేంద్రాల్లో వెబ్ ఆధారంగా పోలింగ్ సరళిని పర్యవేక్షించేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

**ఆసిఫాబాద్, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)** గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిపించేలా జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. జిల్లా సరిహద్దుల్లో భద్రతను కట్టుదిట్టం చేసింది. ఓటర్లను ప్రలోభ పెట్టే మద్యం, డబ్బు, ఇతర సామగ్రి జిల్లాలోకి రవాణ కాకుండా చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. చెక్‌పోస్టుల వద్ద పోలీసులు, ఇతర శాఖల అధికారుల సమన్వయంతో నిరంతరంగా తనిఖీలు ముమ్మరంగా చేపడుతున్నారు. జిల్లాలో మూడు దశల్లో ఈనెల 11, 14, 17 తేదీల్లో పంచాయతీ ఎన్నికలు జరుగనున్నాయి. ఇప్పటికే తొలి, మలివిడతల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ పూర్తి కాగా, తుది విడత ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు, తనిఖీలు నిర్వహిస్తున్నారు.

**సరిహద్దుల్లో మూడు చెక్‌పోస్టుల ఏర్పాటు..**

జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ డివిజన్ల నుంచి మహారాష్ట్రకు రవాణా మార్గాలు ఉన్నాయి. వాంకిడి, సిర్పూర్-టి మండలం పోడ్సా, మాకిడి, చింతలమానేపల్లి మండలం గూడెం నుంచి మహారాష్ట్రలోని గ్రామాలకు వెళ్లొచ్చు, పోడ్సా, గూడెం వద్ద పెనుగాంగ, ప్రాణహిత నదులు సరిహద్దులుగా ఉన్నాయి. జిల్లాలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అధికారులు వాంకిడి మండలంలోని జాతీయ రహదారిపై, సిర్పూర్-టి మండలంలోని వెంకట్రావ్‌పేట, దుబ్బగూడ వద్ద చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. ఒక్కో చెక్‌పోస్టులో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, జూనియర్ అసిస్టెంట్ లేదా జీపీవోలు ఇద్దరు, మరో ఇద్దరు ఏఎస్ఐలు, లేదా పోలీసు సిబ్బంది, వీడియోగ్రాఫర్లు విధులు నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికల చెక్ పోస్టులతో పాటు చింతలమానేపల్లి మండలం గూడెం వద్ద అక్రమ రవాణా నియంత్రణకు చెక్‌పోస్టును ఏర్పాటు చేశారు. ఇటీవల సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులను ఎస్పీ నితిక పంత్ తనిఖీ చేశారు. అలాగే మండలాల పరిధిలో ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది సైతం విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు.

**సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక నిఘా..**

జిల్లాలో సమస్యాత్మక కేంద్రాలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఇప్పటికే సమస్యాత్మక, నెట్‌వర్క్‌లేని పోలింగ్ కేంద్రాలను గుర్తించి పోలింగ్ రోజు చేపట్టాల్సిన చర్యలపై కార్యాచరణ సిద్ధం చేశారు. నెట్‌వర్క్‌లేని పోలింగ్ కేంద్రాల్లో సూక్ష్మ పరిశీలకులను, సాధారణ పోలింగ్ కేంద్రాల్లో వెబ్ ఆధారంగా పోలింగ్ సరళిని పర్యవేక్షించేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలో 335 పంచాయతీల్లో 2,874 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. నెట్‌వర్క్ లేని, సరైన రహదారులు లేని, మావోయిస్టు ప్రాభల్యం ఉన్న మారుమూల గ్రామాల్లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించారు. వీటిలో 151 పంచాయతీల పరిధిలో 1,346 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించారు. ప్రత్యేక పోలీసు బలగాలను రంగంలోకి దించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. 57 పంచాయతీల పరిధిలో 342 కేంద్రాల్లో నెట్‌వర్క్ లేనట్లు గుర్తించారు. వీటిలో ఒక్కదానిలో ఒక సూక్ష్మ పరిశీలకుడిని నియమించారు. 101 పంచాయతీల పరిధిలోని 1,004 కేంద్రాలలో నెట్‌వర్క్ ఉండడంతో వాటిలో వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళీ పరిశీలించనున్నారు.

## బెల్లంపల్లిలో పోలీసు కమ్యూనిటీ కాంటాక్ట్

**బెల్లంపల్లి, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం ఎన్నికలను పురస్కరించుకొని భూధకలాన్ గ్రామం మన్నెగూడంలో శుక్రవారం రాత్రి పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. బెల్లంపల్లి ఏసీపీ మన్నెగూడలో రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి రూరల్ సీఐ సీహెచ్ అనూక్ మాట్లాడుతూ... అన్ని వాహనాలకు సరైన పత్రాలు ఉంచుకోవాలని, గుడుంబా, మద్యం అమ్మకాలు చేపట్టద్దని తెలిపారు. ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలలో పాల్గొనవద్దన్నారు. ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణం లో జరగాలనీ, ఎలాంటి ప్రలోభాలకి లోనుకావద్దని అందరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బెల్లంపల్లి, నెన్నెల తాళ్ళగురిజాల ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## దాడి కేసులో నిందితుడి అరెస్ట్

**తాండూర్, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సాయిసృజన్ గౌడ్ పై దాడి చేసి గాయపరిచిన కేసులో కాయిత శ్రీనిఖిల్ అనే యువకుడ్ని అరెస్టు చేశామని తాండూర్ ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు. తాండూర్ ఐబీలో జరిగిన గొడవలో పూర్తిస్థాయిలో విచారించి సృజన్ గౌడ్ ఫిర్యాదు మేరకు నిఖిల్ ను అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. నేటితరం యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. శ్రీనిఖిల్ పై రౌడీ షీట్ ఓపెన్ చేస్తామన్నారు.

## వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

**ఆసిఫాబాద్, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**

నార్నూర్ మండలంలోని పలు గ్రామ పంచాయితీలలో సర్పంచ్ అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడంలో కీలక పాత్ర పోషించిన నాయకులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ రానన్ను జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కూడా పూర్తిస్థాయి ఐకమత్యంతో పని చేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని నాయకులను, కార్యకర్తలకు సూచించారు. ప్రతి కార్యకర్త పార్టీ సైనికుడిగా పనిచేస్తే రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మెస్రం హనుమంత్ రావు, మెస్రం రూప్ దేవ్ పటేల్, జాదవ్ శ్రీరామ్, ఉర్వేత రూపుదేవ్, కనక ప్రభాకర్, తొడసం నాగో రావ్, మడావి రూప్ దేవ్, సుభాష్ రాథోడ్, గోడం ధర్మ, సలాం, కేశవ్, మెస్రం మాణిక్ రావు పాల్గొన్నారు.



# 'అవతార్ 3'లో 'వారణాసి' సర్‌ప్రైజ్



వారణాసి' సినిమాను దర్శకధీరుడు రాజమౌళి భారీ స్థాయిలో తెరకెక్కించనున్న విషయం తెలిసిందే. వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తుందని తెలిసినప్పటినుంచే ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి ఏర్పడింది. తాజాగా దీనికి సంబంధించిన ఓ ఆసక్తికర విషయం హాలీవుడ్‌లోనూ వైరల్ అవుతోంది. అవతార్ 3 సినిమాలోను 'వారణాసి' సర్‌ప్రైజ్ ఉండనున్నట్లు హాలీవుడ్ మీడియా పేర్కొంది. దీంతో ఈ న్యూస్ సోషల్ మీడియాలో షేర్ అవుతోంది. 'అవతార్' డైరెక్టర్ జేమ్స్ కామెరూన్ అంటే రాజమౌళికి ఎంత అభిమానమో తెలిసిన విషయమే. సందర్భం వచ్చినప్పుడల్లా జక్కన్న ఆయన గురించి చెబుతూనే ఉంటారు. ఇప్పుడు జేమ్స్ కామెరూన్ దర్శకత్వం వహించిన 'అవతార్ 3' (అవతార్- ఫైర్ అండ్ యాష్) సినిమాలో రాజమౌళి 'వారణాసి' సర్‌ప్రైజ్ ప్లాన్ చేసినట్లు వార్తలు వస్తున్నాయి. డిసెంబర్ 19న 'అవతార్ 3' ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమాలోనే 'వారణాసి'కి సంబంధించిన ప్రత్యేక వీడియోను ప్రదర్శించే ఆలోచన చేస్తున్నట్లు హాలీవుడ్ మీడియా పేర్కొంది. ప్రస్తుతం 'వారణాసి' సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇందులో మహేశ్ .. రుద్ర పాత్రలో నటిస్తున్నారు. విలన్ పాత్ర కుంభగా పృథ్వీరాజ్ సుకుమారన్ కనిపించనున్నారు. ప్రియాంకా చోప్రా.. మందాకినిగా సందడి చేయనున్నారు. ఇప్పటికే విడుదలైన వీరి లుక్స్‌కూ విశేష స్పందన దక్కింది. 2027 వేసవి లో సినిమాని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# చరణ్ తో సుకుమార్ చిత్రమా?



ఆర్సీ 17 సుకుమార్ దర్శకత్వంలో లాక్ అయిన సంగతి తెలిసిందే. `రంగస్థలం` తర్వాత సుకుమార్ మరోసారి చరణ్ తో ముందుకెళ్తున్నాడు. `రంగస్థలం` బ్లాక్ బస్టర్ అయిన నేపథ్యంలో ఈసారి ఎలాంటి కథాంశంతో ముంద కెళ్తున్నారు? అన్న దానిపై చాలా సందేహాలున్నాయి. కానీ బలంగా వినిపిస్తోన్న మాట మాత్రం రంగస్థలానికి సీక్వెల్ అనే ప్రచారం తొలి నుంచి జరుగుతోంది. `రంగస్థలం` ప్రీక్వెల్ లేదా? సీక్వెల్ అవ్వొచ్చు అన్నది ఫిలిం సర్కిల్స్ లో సైతం జరుగుతోన్న డిస్కషన్. సుకుమార్ గత సినిమా `పుష్ప కూడా రా అండ్ రగ్గడ్ కాన్సెప్ట్ తో పాన్ ఇండియా కి యనెక్ట్ అవ్వడంతో? అదే తరహాలోనే ఆర్సీ 17 ఉంటుందని మెగా అభిమానుల్లోనూ డిస్కషన్ జరుగుతోంది.కానీ అసలు సంగతి ఇదీ అంటూ మరో కొత్త వార్త తెరపైకి వచ్చింది. సుకుమార్ ఈ చిత్రాన్ని ఏకంగా ఇంటర్నేషనల్ మార్కెట్ కి కనెక్ట్ అయ్యే పాయింట్ తోనే స్క్రిప్ట్ సిద్ధం చేసాడని వినిపిస్తోంది. గ్లోబల్ స్థాయిలో చరణ్ కు ఉన్న ఇమేజ్ ను బేస్ చేసుకుని కథలో చాలా మార్పులు చేసాడుట. ఈ చిత్రాన్ని తెలుగులోనే కాకుండా ఇంగ్లీష్ లో కూడా తెరకెక్కించాలన్నది సుకుమార్ ప్లాన్ గా లీకైంది. హాలీవుడ్ రేంజ్ లో సుకుమార్ ప్లానింగ్ ఉందని ఆయన సన్నిహితుల నుంచి తెలిసింది. లెక్కలు మాష్టారు ఓ యూనిక్ పాయింట్ తో స్టైలిష్ గా కథని మలిచారుట. చరణ్ రోల్ చాలా స్టైలిష్ గా కొత్తగా ఉంటుందిట.ఈ సినిమా షూటింగ్ కూడా విదేశాల్లో ఎక్కువగా జరుగుతుందని..దీనిలో భాగంగా ఆస్ట్రేలియాలో మేజర్ పార్ట్ షూటింగ్ ప్లాన్ చేస్తున్నారుట. ఈ కథకు ఎలాంటి పీరియాడిక్ టచప్ ఉండదంటున్నారు. మొత్తానికి ఈ ప్రచారంలో నిజమెంతో గానీ సుకుమార్ ప్లానింగ్ మాత్రం నెక్స్ట్ లెవల్లోనే కనిపిస్తోంది. ప్రధానంగా చరణ్ గ్లోబల్ ఇమేజ్ ని బేస్ చేసుకుని రాస్తోన్న కథగా తెలుస్తోంది. `ఆర్ ఆర్ ఆర్` సినిమా తర్వాత రామ్ చరణ్ కు హాలీవుడ్ డైరెక్టర్లు సినిమా ఆఫర్ చేసిన సంగతి తెలిసిందే. కానీ చరణ్ మాత్రం సున్నితంగా వాటిని తిరస్కరించాడు. తానేం చేసినా మాతృభాష నుంచే అంటూ వెనక్కి తగ్గాడు.ప్రస్తుతం రామ్ చరణ్ హీరోగా సుకుమార్ శిష్యుడు బుచ్చిబాబు `పెద్ది` చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే.

# అనుకోకుండానే జీవించేస్తాం



కథల ఎంపికలో ఆచితూచి అడుగులేస్తూ.. ప్రేక్షకుల్ని అలరిస్తుంటుంది అందాల తార కీర్తి సురేశ్. ఇటీవలే 'రివాల్వర్ రీటా'తో తెరపై మెరిసింది భామ. ఈ క్రైమ్ కామెడీ కథలో తుపాకీ చేతపట్టి తనదైన స్టైల్‌లో అభిమానుల్ని ఆకట్టుకుంది. ఈ నేపథ్యంలోనే ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కీర్తి కామెడీ జానర్‌లో నటించడం గురించి పంచుకుంది. "కామెడీ అనేది అత్యంత కష్టమైన భావోద్వేగం. ఎందుకంటే ఒకరిని నవ్వించడం అనేది అంత సులభమైన విషయం కాదు. కానీ ఈ సినిమాలో నేను పోషించిన పాత్ర నా వ్యక్తిత్వానికి చాలా దగ్గరగా ఉంటుంది. ఈ జానర్‌లో పనిచేయడం మంచి అనుభవం. మీరు ఒత్తిడిలో ఉన్నప్పుడు ఇలాంటి చిత్ర షూటింగ్‌లో పాల్గొంటే రిఫ్రెషింగ్‌గా అనిపిస్తుంది. ఓ పది సార్లు పేపర్లను చదువుతూ.. సంభాషణల్ని రిహార్సల్స్ చేసే సినిమా కాదు ఇది. అనుకోకుండానే ఇలాంటి కామెడీ సినిమాల్లో జీవించేస్తాం" అని చెప్పుకొచ్చింది కీర్తి. ప్రస్తుతం ఆమె ఖాతాలో 'కన్నివెడి' అనే సినిమా ఉంది.

# బీటౌన్ లో ధనుష్ హిస్టరీ..



కోలీవుడ్ స్టార్ హీరోస్ లో ఒకరైన వెర్సటైల్ నటుడు ధనుష్ హీరోగా నటించిన పలు ఈ చిత్రాలు ఈ ఏడాదిలో వచ్చాయి. తెలుగు, తమిళ్ సహా హిందీలో తన నుంచి హీరోగా నటించిన సినిమాలు మూడు రాగా వీటిలో తెలుగు నుంచి కుబేర 100 కోట్లకి పైగా రాబట్టి అదరగొట్టింది. ఇక తమిళ్ లో వచ్చిన ఇడ్లీ కడై బిలో యావరేజ్ గా నిలిచిపోయింది కానీ హిందీలో వచ్చిన "తేరే ఇష్క్ మే" సినిమా మాత్రం అదరగొడుతుంది హిందీలో సాలిడ్ ఓపెనింగ్స్ తో మొదలైన ఈ సినిమా ఇపుడు 100 కోట్ల క్లబ్ లో చేరింది. ప్రపంచ వ్యాప్తంగా 118 కోట్లకి పైగా గ్రాస్ ని ఈ సినిమా అందుకున్నట్టు మేకర్స్ కన్ఫామ్ చేశారు. అయితే మరో ఇండస్ట్రీకి చెందిన హీరోకి బాలీవుడ్ మార్కెట్ కి 100 కోట్ల సినిమా ఉండడం అనేదే చాలా అరుదు అయితే ధనుష్ ఈ ఫీట్ ని రెండు సార్లు చేయడం గమనార్హం. మొదటిగా ఎప్పుడో 2013 లోనే ధనుష్ నటించిన చిత్రం 'రంజన' 100 కోట్లకి పైగా రాబట్టింది. ఇప్పుడు తేరే ఇష్క్ మే ఫైనల్ రన్ లో 200 కోట్లు అందుకున్నా ఎలాంటి ఆశ్చర్యం లేదు.

# 'షో మ్యాన్'గా రాబోతున్న ఆర్జీవీ..



దర్శక సంచలనం రాంగోపాల్ వర్మ (ఆర్జీవీ) టైటిల్ పాత్ర పోషిస్తున్న కొత్త చిత్రం "షో మ్యాన్". దీనికి "మ్యాడ్ మాన్స్టర్" అనే ట్యాగ్‌లైన్‌ను పెట్టారు. ఈ చిత్రంలో ప్రముఖ నటుడు సుమన్ విలన్‌గా నటిస్తుండటం విశేషం. సుమన్ విలన్‌గా నటించిన రజినీకాంత్ 'శివాజీ' చిత్రం ఎంతటి సంచలనం సృష్టించిందో తెలిసిందే. 'నూతన్' అనే కొత్త దర్శకుడు ఈ చిత్రంతో తెరంగేట్రం చేస్తున్నారు.ఆర్జీవీకి అత్యంత ఇష్టమైన గ్యాంగ్‌స్టర్ నేపథ్యంతో ఈ సినిమా ఇటీవల షూటింగ్‌ను సైలెంట్‌గా ప్రారంభించింది. 'ఐస్ క్రీమ్ 1, 2' వంటి చిత్రాలను నిర్మించి, ఆర్జీవీతో ప్రత్యేక అనుబంధం ఉన్న ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఆయన ఓ ప్రముఖ కార్పొరేట్ సంస్థతో కలిసి భీమవరం టాకీస్ పతాకంపై దీనిని ప్రొడక్షన్ 120గా రూపొందిస్తున్నారు. వచ్చే సంక్రాంతికి ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ తెలిపారు. ఈ చిత్రానికి కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం నూతన్ అందిస్తున్నారు.






# ఆశ్రమాల్లో మెనూ అమలు బాధ్యత ప్రధానోపాధ్యాయులదే.!

**ఉట్నూర్, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**
ఆశ్రమ పాఠశాలల్లో మెనూ అమలు బాధ్యత ప్రధానోపాధ్యాయులదే నని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మార్మాట్ అన్నారు శుక్రవారం ఉమ్మడి అదిలాబాద్ జిల్లాల ఆశ్రమ పాఠశాలలు వసతి గృహాల ప్రధానోపాధ్యాయులు, సంక్షేమ అధికారులు, డిప్యూటీ వార్డెన్ల సమావేశం ఉట్నూరు మండల కేంద్రంలోని కేబి కాంప్లెక్స్ లోని పి.ఎం.ఆర్.సి యందు సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మార్మాట్ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, నూతన మెనూ అమలులో చిన్నపాటి ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, దానిని డీడీల ఆధ్వర్యంలోని హామీల ద్వారా అందరికీ ఆమోదయోగ్యమైన మార్పులు చేపడతామని తెలిపారు. మెనూ అమలు మానిటీరింగ్ కొరకు నూతన యాప్ ను రూపొందించామని, దీని ద్వారా సులువుగా మెనూ అమలు తీరు పర్యవేక్షించవచ్చని తెలిపారు. ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యంగా వ్యవహరించిన వార్డెన్లపై తగిన తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు విద్యార్థులకు భోజనం చేసే ముందు తప్పనిసరిగా సబ్బుతో శుభ్రంగా కడుక్కోవడం ఒక క్రమ పద్ధతిలో మంచి అలవాట్లు చేసుకోవాలని ప్రతి విద్యార్థి మంచి అలవాట్లు పరిశుభ్రత పాటించాలని అన్నారు ఈ కార్యక్రమంలో గిరిజన అభివృద్ధి సంస్థ ఉపసంచాలకులు అంబాజీ, రీజనల్ కోఆర్డినేటర్ అగస్టీన్, ఏ సి ఎం ఓ లు, బాలికల అభివృద్ధి అధికారినిలుమేశ్రం ఛాయా కోట్నాక శకుంతల ఏటిడబ్ల్యూఓ లు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ రహదారి నుంచి 33 ఫీట్ల

## శివలింగం తరలింపు

**నిర్మల్, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**
తమిళనాడులో తయారు చేసిన 33 అడుగుల ఏక శిలా శివలింగం బీహార్ రాష్ట్రానికి తరలిస్తున్నారు. తమిళనాడు నుంచి బీహార్‌కు 114 టైర్లతో కూడిన లారీని ఉపయోగించి ప్రతిరోజు 60 కిలోమీటర్ల ప్రయాణం చేస్తు న్నట్టు సిబ్బంది తెలిపారు. మొత్తం 15 మంది సిబ్బందిలారీ వెంట ఉన్నట్టు వారుపేర్కొన్నారు. నిర్మల్ మండలంలోని కడ్తాల్ వద్ద ఆగిఉన్న లింగాన్ని చూసేందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచారు.

పోక్సో కేసులో ఓ వ్యక్తికి

## 35 ఏళ్ల జైలు శిక్ష

**ఆసిఫాబాద్, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**
పోక్సో కేసులో ఓ వ్యక్తికి 35 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేష్ శుక్రవారం తీర్పు ఇచ్చారు. ఎస్పీ నితిక పంత్ తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్‌లోని ప్రవేట్ కళాశాలలో చదువుతుంటున్న జిల్లాకు చెందిన ఓ అమ్మాయిని నిజామాబాద్‌లోని కంఠేశ్వర్ కాలనీకి చెందిన సాయి చరణ్ రెడ్డి అనే వ్యక్తి ప్రేమిస్తున్నానంటూ వేధించే వాడు. సదరు అమ్మాయిని అపహరించి అసభ్యంగా ప్రవర్తిస్తూ అత్యాచారం చేసేందుకు యత్నించినట్టు బాధితురాలి తండ్రి ఏప్రిల్ 03, 2013లో ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేశారు. కోర్టులో హాజరు పరచగా నేరం రుజువు కావడంతో నిందితుడికి 35 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.50వేలు జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. బాధితురాలికి న్యాయం జరిగేలా పోలిస్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# జోగురామన్న నీ రాసలీలలు కేసీఆర్ వద్ద ఉన్నాయి

- నీ వివాహేతర సంబంధాల సీడీలు మీ బాస్ కేసీఆర్, సంతోష్ వద్ద ఉన్నవి మర్చిపోయావా..?
- అభివృద్ధి గురించి మాట్లాడితే బ్రోకర్ అంటావా..
- జోగురాన్నపై మండిపడ్డ ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**
అదిలాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రిని కలిస్తే తప్పేంటని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. సీఎంని కలిసి అభివృద్ధి కోసం నిధులు అడిగితే అక్రమ సంబంధం అంటూ నోటికొచ్చినట్టు మాట్లాడుతూ అక్కసు వెళ్ళగకుతున్నారని మాజీమంత్రి జోగు రామన్న పై ఎమ్మెల్యే తీవ్ర స్థాయిలో ఫైరయ్యారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అభివృద్ధి పనులు చేస్తుంటే చూసి ఓర్వలేని జోగు రామన్న అసత్య ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పదేళ్లు అధికారంలో ఉండి ఆయన చేయలేని పనులను ఒక్కటొక్కటిగా పూర్తవుతుంటే ఓర్వలేక కల్లమంటతో మాట్లాడం విడ్డూరంగా ఉందన్నారు. జిల్లాకు ఎయిర్ పోర్టు తేవడం, ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం ముఖ్యమంత్రిని కలిసి కోరితే దాన్ని అక్రమ సంబంధం అనడం ఎంత వరకు సమంజసమో ఆయనకే తెలియాలన్నారు. అధికారంలో ఉండి అభివృద్ధి చేయకుండా కేవలం కమిషన్‌లను దండుకొని అక్రమ సంపాదనకు అలవాటు పడిన నువ్వు మాట్లాడడం ఆశ్చర్యం వేస్తుందన్నారు. జిల్లాకు కేంద్రం మంజూరు చేసిన యూనివర్సిటీ, టెక్స్టైల్ పార్క్‌లు పక్క జిల్లాలకు తరలిపోతుంటే అధికారంలో ఉండి నువ్వు ఏం చేశావని ప్రశ్నించారు. ఎమ్మెల్యే జోకర్, బ్రోకర్అయి అక్రమ సంబంధాలు పెట్టుకున్నాడా అని మాట్లాడుతున్నావ్ అక్రమ సంబంధాల గురించి నువ్వు మాట్లాడడం వింతగఉందన్నారు. నీ అక్రమ సంబంధం, రాసలీలల సీడీలు భద్రంగా ఉన్నాయనే విషయాన్ని మర్చిపోవద్దని జోగుకు ఎమ్మెల్యే చురకలు అంటించారు. 30 ఏళ్లుగా మూతపడ్డ సిమెంట్ పరిశ్రమను తెరిపించాలని ప్రయత్నిస్తుంటే, సీసీఐని అమ్ముతున్నారని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన నువ్వు దిగజారి మాట్లాడితే నేను కూడా దిగజారి మాట్లాడితే ముఖం ఎక్కడ పెట్టుకుంటావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జోగు రవి, దినేష్ మటోలియా, రఘుపతి, భరత్, ధోని జ్యోతి. రాకేష్, కృష్ణ, భీమ్సేన్ రెడ్డి, మోహన్ అగర్వాల్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహంలో పాల్గొన్న వారందరిపై కేసులు నమోదు చేయాలి



**ఆదిలాబాద్, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**
బాల్య వివాహంలో పాల్గొన్న వారందరిపై కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బాల్ వివాహ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ, ష్యూర్ ఎన్జీవో సంయుక్తంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమానికి పండితులు, మౌలానా, పాస్టర్లు హాజరయ్యారు. ముందుగా జిల్లా బాలల సంరక్షణ అధికారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బాల్య వివాహాల నిర్మూలనకై జిల్లా బాలల పరిరక్షణ విభాగం, ష్యూర్ ఎన్జీవో ఆధ్వర్యంలో చేస్తున్నటువంటి అవగాహన కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బాల్య వివాహ నిషేధ చట్టం- 2006 పై అందరికీ అవగాహన ఉన్నప్పటికీ బాల్యవివాహాలు నేటికి జరగడం బాధాకరమన్నారు. బాల్య వివాహాల్లో పాల్గొన్న వారందరిపై ఎఫైర్ నమోదు చేసేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చిన్న వయసులో పెళ్లిళ్లు చేస్తే వారి భవిష్యత్తు తో పాటు పుట్టబోయే పిల్లల ఆరోగ్యం పడవుతుందని, బాల్య వివాహాల నిర్మూలనపై ముహూర్తాల సమయంలో, ఆయా పూజ కార్యక్రమాల్లో విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. ఆర్థిక సమస్యలతో పిల్లలు చదువుకు దూరం అవుతున్నారని, చదివే వయసులో పెళ్లిళ్లు చేయవద్దని వారి పేదరికాన్ని జయించి ఉన్నతస్థాయిలో స్థిరపడ్డ విజయగాథలతో తల్లితండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. బాల్ వివాహ ముక్త్ భారత్ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. తల్లిదండ్రులు పిల్లలకు పెళ్లిళ్లు చేయాలని తమ దగ్గరకు వస్తే ముందుగా అన్ని విద్యారత పత్రాలు చూడాలని సూచించారు. ష్యూర్ ఎన్జీవో ఆధ్వర్యంలో ముద్రించిన బాల్య వివాహం చట్టపరమైన నేరం హెచ్చరిక వాల్ పోస్టర్లను సంబంధిత మత పెద్దలతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం మత పెద్దలు, ఎన్జీవో ప్రతినిధులు కలెక్టర్ ను శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, జిల్లా సంక్షేమ అధికారి కె మిల్కా, జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్, సిడబ్ల్యుసి చైర్మన్ వెంకట్ స్వామి, సభ్యులు సమీర్ ఉల్ల ఖాన్, దశరథ్, డేవిడ్, ష్యూర్ ఎన్జీవో జిల్లా కోఆర్డినేటర్ వినోద్, అర్చక సంఘం సభ్యులు, చర్చి పాస్టర్లు, మౌలానా ఖాజీ లు, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్,డిసిపియు, ఐసిపిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏసీబీకి పట్టుబడిన పంచాయతీ కార్యదర్శి

**బెల్లంపల్లి, డిసెంబర్ 5 (ప్రభాత సమాచారం)**
కన్నెపల్లి మండల కేంద్రంలో పని చేసే గ్రామపంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ ఏసీబీ అధికారుల వలలో చిక్కాడు. గత రెండు నెలల క్రితమే ఏసీబీ అధికారులకు ఓ ఉపాధి హామీ పథకంలో పని చేసే టెక్నికల్ అసిస్టెంట్ చిక్కాడు. వరుసగా కన్నెపల్లి మండలంలో పని చేస్తున్న అవినీతి అధికారులు ఏసీబీ దాడులకు చిక్కడం స్థానిక అధికారులలో కలకలం రేపుతున్నాయి. వివరాల్లోకి వెళ్లితే శుక్రవారం సాయంత్రం బెల్లంపల్లిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కన్నెపల్లి గ్రామానికి చెందిన ఓ లబ్ధిదారుడి నుంచి కన్నెపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి గొల్లపల్లి రాజకుమార్ ఐదు వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండ్‌గా పట్టుకున్నట్లు ఆదిలాబాద్ ఏసీబీ డీఎస్పీ మధు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతున్న క్రమంలో మూడో దశ బిల్లు కొరకు పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ పదివేల రూపాయలు లంచం డిమాండ్ చేయగా లబ్ధిదారుడు ఐదు వేల రూపాయలు చెల్లిస్తానని చెప్పి శుక్రవారం సాయంత్రం బెల్లంపల్లిలో అంబేద్కర్ చౌరస్తా ప్రాంతంలో లబ్ధిదారు నుంచి ఐదు వేల రూపాయలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు లంచం అడిగితే అవినీతి నిరోధక శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1064 కి లేదా 9154388963 కి సమాచారం అందించాలని తెలిపారు. శుక్రవారం సాయంత్రం బెల్లంపల్లిలో కన్నెపల్లి పంచాయతీ కార్యదర్శి రాజకుమార్ ఏసీబీకి పట్టుబడటంతో మండలంలో పని చేస్తున్న పలు శాఖలోని అవినీతి అధికారులు గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయి. గత రెండు నెలల క్రితం ఉపాధి హామీ పథకంలో పనిచేసే ఓ టెక్నికల్ పశువుల పాక షెడ్డు బిల్లు చెల్లింపు విషయంలో లబ్ధిదారుడి ఇంటి వద్ద లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడిన ఘటన మరువక ముందే పంచాయతీ కార్యదర్శి ఏసీబీకి పట్టు పడటం గమనార్హం.

